నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ    సంపుటి: 3    సంచిక: 223    శుక్రవారం, 06 డిసెంబర్, 2024    పేజీలు - 4    వెల : 3/-

C2 తెలంగాణ
వాస్తవ తెలంగాణ
తెలుగు దినపత్రిక...
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'వాస్తవ తెలంగాణ' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ (పురుషులు లేదా స్త్రీ) కావలెను.
call:8499902850
www.vasthavatelangana.com
vasthavatelangana@gmail.com
అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత

## ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం

- గవర్నర్‌ను కలిసిన 'మహాయుతి' నేతలు
- బీజేపీ ఎల్‌పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది
- గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు
- దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.




## శీతాకాలంలో వేడివేడిగా సమావేశాలు

- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి.
- ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం
- కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.
- వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో చర్చకు పెట్టబోతుందట
- ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు సభా వేదికగా వివరిస్తారట.



హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాలకు అంతా రెడీ అవుతోంది. ఇటు అధికార పక్షం, అటు విపక్షాలు కూడా అందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. డిసెంబర్ 9 నుంచి జరగనున్న వింటర్ సెషన్‌లో అపోజిషన్‌ను కార్నర్ చేసేందుకు అధికారి పార్టీ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం ఉంది. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో



## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని
- ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు
- ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడి

# ప్రపంచంలో మేటి ఐటీ

- జాక్ పాట్ కొట్టిన రేవంత్ ప్రభుత్వం
- తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం
- హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.
- ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది
- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు
- 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది



హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు గూగుల్ కంపెనీ సిద్ధమైంది. అందులోభాగంగా తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఆ కంపెనీ ముందుకు వచ్చింది. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ సారధ్యంలో కంపెనీ ప్రతినిధి బృందం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రతినిధి బృందంతో వారు కీలక అంశాలను చర్చించారు. అనంతరం ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో మరోసారి హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ .

## సింహాల్లా పోరాడుతున్న మా కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని

కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది

ఈ రోజు తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది

హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు.




హైదరాబాద్

కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి .

## ప్రోబా3లో సాంకేతిక లోపం..

- పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా
- కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది
- ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి
- మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు





## ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన లేదు

- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై క్లారిటీ ఇచ్చిన కేంద్రం
- ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏండ్లుగా ఉన్నది
- యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది

# మోదం.. ఖేదం

## ఏడాది రేవంత్ పరిపాలన

ఏడాది పరిపాలన పూర్తయిన తర్వాత ఎవరికైనా కూడా ఆత్మ పరిశీలన ఉంటుంది. సింహావలోకనం కూడా ఉంటుంది. మరి రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఎదురవుతోంది? ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా? హైకమాండ్ లక్ష్యాలను సాధించారా? ఎటువంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు? ఎటువంటి సమస్యలను కొని తెచ్చుకున్నారు?ముఖ్యమంత్రిగా ఏడాది కాలం పూర్తిచేసుకుని రెండవ ఏడాదిలోకి రేవంత్ ప్రవేశించారు. ప్రభుత్వ అధినేతగా తన మార్క్ చూపించడంతోపాటు.. మార్పును కూడా ప్రజలకు అనుభవంలోకి తెచ్చారు. తన బృందంతో కలిసి పనిచేస్తూ కొత్త కొత్త విజయాలను నమోదు చేశారు.



# ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం

- 100 రోజుల్లో హామీల అమలు ఎటుపాయె..?
- వృద్దులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పై డిప్యూటీ తహసిల్దార్ కు బీజేపీ నేతల ఫిర్యాదు





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: ఆరు గ్యారెంటీలు 60 మోసాలతో ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తుందని బీజేపీ నేతలు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని గురువారం పట్టణ చౌరస్తా నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శంకర్పల్లి డిప్యూటీ తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది గడుస్తున్నా ఇప్పటి వరకు హామీలను అమలు చేయడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం అన్నారు. 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి తిరుతాం అని చెప్పిన మాటలు ఎటుపాయె అని ప్రశ్నించారు. వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే అన్నారు. 6 గ్యారంటీలు కాస్త 60 మోసాలుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం చేశారని ఏడాది పాలనలో ఏమి సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హామీలను అమలు చేసేవరకు ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, శంకర్పల్లి మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మోకిల మాజీ సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ కిషన్ నాయక్, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు డా. వైభవ్ రెడ్డి, భయానంద్, బాబు నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ రెడ్డి






శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్ పల్లి పట్టణం లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు గురువారం నాడు ట్రాఫిక్ నిబంధన పట్ల అవగాహన కల్పిస్తూ ఫతేపూర్ బ్రిడ్జి వద్ద ప్లకార్డ్ లతో ర్యాలీ నిర్వహించారు బ్రిడ్జి వద్ద విద్యార్థులు వాహనాలను ఆవి వాహనదారులకు రోడ్డు భద్రత పై ప్రత్యేక ప్రదర్శన నినాదాలు చేశారు ఈ కార్యక్రమానికి స్థానిక ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మరియు కానిస్టేబుల్ రాఘవేందర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు వాహనదారులకు విద్యార్థులకు రోడ్ల నిబంధన పట్ల అవగాహన కల్పించారు మైనర్లు వాహనాలు నడపరాదని విద్యార్థులకు వాహనదారులకు సూచించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రతి నెలకి ఒక సామాజిక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు కేవలం విద్యని బోదించడమే కాకుండా ఇటువంటి సామాజిక కార్యక్రమాలను పిల్లల చే నిర్వహించి వారికి సమాజం పట్ల ఉన్నటువంటి బాధ్యతను గుర్తుచేస్తుంది అని వివరించారు వాహనదారులు త్వరగా గమ్యాన్ని చేరుకోవాలని అతివేగంతో మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన సందర్భాల్లో వారి విలువైన ప్రాణాలు కోల్పోవడం కాకుండా వారి కుటుంబం కూడా జీవనోపాధి కోల్పోతుంది అని ప్రమాదాల పట్ల గుర్తించాలని చెప్పారు ఇటువంటి మంచి కార్యక్రమానికి పోలీసు శాఖ అనుమతి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ శ్రీవిద్య, ఎజియం పల్లె వెంకట్, చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, కో ఆర్డినేటర్స్ స్వామి, వీరమని, తులసి, జ్యోతి, ఏఓ చంద్రశేఖర్ రెడ్డి, డీన్ కిరణ్, ఇంచార్జులు అస్మా, రాధిక, స్వాతి, బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయకాయ 4వ వార్షికోత్సవ వేడుకలు.. ఎంఎల్ఏ మల్లారెడ్డి నీ ఆహ్వానించినా కాలనీ కమిటీ..






కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ శివసాయి ఎంక్లేవ్ లోనీ శ్రీ వరసిద్ధి వినాయకాయ స్వామి 4వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంఎల్ఏ మల్లారెడ్డి నీ కాలనీ కమిటీ సభ్యులు,నాగారం మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు కొండా జంగారెడ్డి ఆహ్వానం పలికారు. 4వ వార్షికోత్సవ వేడుకలో ఆశీర్వచనాలు, దీపారాధన, అన్నా ప్రసాద వితరణ, విఘ్నేశ్వర పూజసంకల్పం, పుణ్యవచనం, కలశారాధన, వరసిద్ధి గణపతి హెూమం, పూర్ణాహుతి, ద్రవ్యాభిషేకం, కలిస్వాభిషేకలతో ఘనంగా శివాసాయి ఎంక్లెవ్ మారుయు ఆలయ కమిటీ సభ్యులు ఈ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తూ నాగారంలోని భక్తులకు ఈ పూజా కార్యక్రమాలలో పల్గొననాలని పిలుపునిచ్చారు.

# నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు శుభాకాంక్షలు

- చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్ లైన్ ఓటింగ్ ఫలితాలను విడుదల చేశారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా మోత్కుపల్లి మహిపాల్ యాదవ్, నియోజకవర్గంలోని ఐదు మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చేవెళ్ల - కార్తీక్ రెడ్డి, షాబాద్ - సురేందర్, నవాబ్ పేట - శేఖర్, శంకర్పల్లి - ప్రశాంత్ రెడ్డి, మొయినాబాద్ - విగ్నేష్ రెడ్డి లు భారీ మెజార్టీతో గెలిచారు. నూతనంగా గెలిచిన అభ్యర్థులందరికీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు




చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి డిసెంబర్ 05 మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలను గురువారం ఆందోల్ జోగిపేట్ లక్ష్మీదేవి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ కేకుల ను కట్ చేశారు దామోదర రాజనర్సింహ జన్మదినం పురస్కరించుకొని జోగిపేట్ సంగారెడ్డి ప్రాంతాల్లో భారీ గజమాలలతో మంత్రి దామోదర రాజనర్సింహ ను సత్కరించారు రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తదాన కార్యక్రమాలు చేపట్టారు మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి తో కలిసి జోగిపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం లో విఘ్నేశ్వర,నవగ్రహ ప్రతిష్ఠ...

- ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధిలో శ్రీ లక్ష్మీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ విఘ్నేశ్వరుడి ప్రతిష్ట అలాగే నవగ్రహాల ప్రాణ ప్రతిష్ట గత మూడు రోజులుగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ,బోగారం మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకట్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి, వి హెచ్ పి సిటి జనరల్ సెక్రెటరీ దాసంజి , మరియు పుర ప్రముఖులు కానివాసులు పాల్గొనడం జరిగింది.

# పేదింటి పెళ్ళికూతురికి పదివేల రూపాయలు సాయం చేసినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి నాగారం.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా నాగరం మున్సిపాలిటీ 17వ వార్డు ఎస్సీ కోటర్స్ బస్తీ కి చెందిన నిరుపేద కుటుంబం గౌరీ కుమార్, గౌరీ సుజాత కూతురు శ్రీజ పెళ్లి కి నాగరం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి 10.000/రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# సంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లాలో, గొంతు ఎత్తి మాట్లాడిన వారిని అరెస్ట్ చేయడం ఉండరు గా ఉందని తెలిపారు.. పాడి కౌశిరెడ్డిని మొదలు అరెస్టు చేసిన సందర్భంగా, ఆయనకు అనుసంధానంగా హరీష్ రావు ఎందుకు అరెస్టు చేశారని వెళ్తే హరీష్ రావును కూడా అరెస్టు చేయడం విడ్డోరకరమని ఆయన తెలిపారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియడం లేదని బి.ఆర్.ఎస్ కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. హరీష్ రావును అరెస్టు చేయడం కారణం ఏమిటని ప్రశ్నిస్తే ఎవరు చెప్పడం లేదు. అరెస్టు చేసిన వారికి ఎఫ్ఐఆర్ కంపల్సరీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ చేయకుండా ఆర్ఎస్ చేయడం ఏందని ఆయన మాట్లాడితే ఆయనను కూడా అరెస్ట్ చేయడం గుడ్డోరంగా ఉందని ఆయన తెలిపారు సమాజంలో జరుగుతున్నటువంటి అరాచక పాలనలు ఎవరు ఏం చేయాలి? ఏం మాట్లాడాలి అని ప్రశ్నలకు జవాబులు కూడా లేవని ఆయన తెలిపారు. ఇలాంటి దుర్మార్గం పాలన 75 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు రాలేదని హరీష్ రావు మండిపడ్డారు. ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి వాస్తవాలను బయటపెట్టేటటువంటి మీడియాలు ఉన్నాయి వాటికి అనుగుణంగా మాట్లాడేవారు ఉన్నారు వాటిని కాకుండా వీళ్ళు అనుగదొక్కే విషయంలో ఉన్నారని కాంగ్రెస్ పరిపాలన ఎంతకు దిగిజారిందో ఎవరికి తెలవడం లేదని ఆయన విమర్శించారు. ఇలాంటి చిట్కా బారిన అరెస్టులకు మేము భయపడవని బ్రతికుండే వరకు మేము ప్రశ్నించే గొంతును మాట్లాడుతూనే ఉంటామని ఆయన తెలిపారు. ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తే వారి మునిగిపోతారని ఆయన తెలిపారు. ప్రతి రాష్ట్రంలో ప్రతిపక్షం ఉంటుంది ప్రశ్నించేవారు ప్రశ్నించే గొంతును నొక్కేయడం గుడ్డోరకరమని ఆయన తెలిపారు.

# సంగారెడ్డి రాష్ట వైద ఆరోగ్య శాఖ మంత్రి పుట్టినరోజు శుభాకాంక్షలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కుటుంబ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. పుట్టినరోజు శుభాకాంక్షలు సందర్భంగా అందరూ వచ్చి ఆయనకు పుష్పగుషాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆందోల్ మండలంలోని అలాగే చౌటుకూరు మండలంలోని విలేజిలలో. శంకుస్థాపనలు చేసి ప్రజలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఒకవైపు ఉంటే నేను ఒకవైపు ఉంటాను అని ఆయన తెలిపారు. దామోదర్ రాజనర్సింహ అంటేనే ప్రజలకు అందరికీ తెలుసని ఆయన తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా పలు గ్రామాల్లో ఆయనకు కేకులు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి అప్పుడు జిల్లా నాయకులు కూడా దామోదర్ రాజనర్సింహకు ఉదయమే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వేద పండితులతో పుష్పార్చన చేయించుకొని బయలుదేరారని ఆయన తెలిపారు.

# పూడూరులో ఘనంగా ప్రతిష్టాపన విగ్రహాల ఊరేగింపు





మేడ్చల్ వాస్తవ తెలంగాణ మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో ప్రతిష్టాపన చేసే విగ్రహాల ఊరేగింపును ఆలయ చైర్మన్ గొల్లంపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు వేద బ్రాహ్మణుల చేత ప్రతిష్టాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపును చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద గోపూజ, వేదస్వస్తి, యాగశాల ప్రవేశము, దీక్షాధారణ, అఖండస్థాపన, పంచగవ్యప్రశన-మార్జన, త్రిశూల పూజ, నీరాజన మంత్ర పుష్పములు, అంకురార్పణ, అగ్నిమథనం-అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ, భేరీపూజ, ద్వాదశరాగాలాపన, జలాధివఆసము, క్షీరాధివాసము, నీరాజన-మంత్రపుష్పములు వంటి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయనిర్వాకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నిర్వాకులు శేషి కుమార్, మార్కాంటీ కృష్ణ, జీ.పరమేష్, నందు,లక్ష్మణ్, గోపాల్ యాదవ్, తపాలా శేఖర్, పోతర్ల మహేష్, కిరణ్,తుపాకుల సాయి, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు పై పెట్టిన అక్రమా కేసులు ఎత్తి వేసి వెంటనే విడుదల చేయాలి

- బొంది రవీందర్ గౌడ్
- మండల అధ్యక్షుడు : బాబుల్ రెడ్డి.



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి హరీష్ రావును ఎమ్మెల్యే పార్టీ కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని లేనిచో ఉద్యమిస్తామని మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బాబుల్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ తెలిపారు తూప్రాన్ లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతూ కక్షపూరిత అరెస్టులతో అప్రజాస్వామిక పరిపాలన చేస్తున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ గురువారం విలేకరుల సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటు ఇతర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని ఎద్దేవా చేశారు. ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రశ్నించే గొంతుక మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావును అరెస్టు చేయడం ఎంతో బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు హరీష్ రావుకు వెన్నుదన్నుగా నిలబడతారన్నారు. ప్రజా పరిపాలన చేయలేని చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపట్టని ప్రభుత్వమని,పరిపాలన చేతగాని ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనను స్తంభింప చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టులు చేస్తూ తీవ్రమైన ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. .రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సూచించారు.

అక్రమ అరెస్టులకు భయపడమని,ఎన్ని కేసులు అయినా ప్రజల పక్షాన నిలబడతామని, ప్రజల నాయకులను విడిచి పెట్టేంత వరకు ఉద్యమిస్తామని అన్నారు విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు

# సీఎంగా ఫడణవీస్ ప్రమాణం

ముంబై, డిసెంబరు 5: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు, వేలాదిమంది జనం మధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణం చేశారు. గురువారం ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఫడణవీసతో ప్రమాణం చేయించారు. అనంతరం, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిందే (60), అజిత్‌పవార్ (65) ప్రమాణం చేశారు. శిందే ప్రమాణం చేయటానికి ముందు.. ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా, శివసేన వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రేలకు కృతజ్ఞతలు తెలుపుతూ కొద్దిసేపు ఉపన్యసించారు. గవర్నర్ ప్రమాణం చేయించడానికి ఉద్యుక్తులవటంతో.. ప్రసంగాన్ని ఆపి ప్రమాణం చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంల ప్రమాణంతో.. రెండు వారాలుగా మహారాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈ ముగ్గురు మినహా మిగిలిన మంత్రులు ఎవరూ ప్రమాణ స్వీకారం చేయలేదు. శాసనసభ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని బీజేపీ నాయకుడు ఒకరు చెప్పారు. ఈ నెల 23న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ–శివసేన–ఎన్సీపీ కూటమి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నప్పటికీ.. సీఎం పదవి కోసం ఏక్‌నాథ్ శిందే పట్టుబట్టటంతో సందిగ్ధత నెలకొన్న విషయం తెలిసిందే. పలు పర్యాయాల సంప్రదింపులు, చర్చల అనంతరం శిందే.. బీజేపీకే సీఎం పదవి ఇవ్వటానికి అంగీకరించారు. 54 ఏళ్ల ఫడణవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయటం ఇది మూడోసారి. 2014లో తొలి పర్యాయం ఐదేళ్లపాటు సీఎంగా పదవిలో కొనసాగిన ఆయన, 2019లో రెండోసారి సీఎంగా ప్రమాణం చేసినప్పటికీ.. ఉద్ధవ్ ఠాక్రే మద్దతు ఉపసంహరణతో ఐదు రోజుల్లోనే రాజీనామా చేశారు. శిందే మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సీఎం పదవి చేపట్టడం మహారాష్ట్రలో ఇదే ప్రథమం. ఫడణవీస్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీతోపాటు కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్‌గడ్కరీ, జేపీనడ్డా, శివరాజ్‌సింగ్ చౌహాన్, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, నితీశ్ కుమార్, హిమంతబిశ్వ శర్మ, మోహన్ యాదవ్, ప్రమోద్ సావంత్, నాయబ్‌సింగ్ సైనీ, భూపేంద్ర పటేల్, పుష్కర్‌సింగ్ ధామి హాజరయ్యారు. వీరితోపాటు బాలీవుడ్ ప్రముఖులు షారూక్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, రణ్‌బీర్‌కపూర్, మాధురీదీక్షిత్, సంజయ్‌దత్, పారిశ్రామికవేత్తలు ముఖేశ్ అంబానీ, నోయల్ టాటా, అనిల్ అంబానీ, కుమారమంగళం బిర్లా, దిలీప్ సాంఘ్వీ, క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తదితరులు హాజరయ్యారు. ప్రముఖ ప్రతిపక్షనేతలెవరూ ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 'త్రిమూర్తులు' దక్షిణ ముంబయిలోని రాష్ట్ర సచివాలయమైన 'మంత్రాలయ'కు వెళ్లారు. ఈ సందర్భంగా ఫడణవీస్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజ ల సంక్షేమం కోసం పారదర్శకతతో పనిచేస్తామని చెప్పారు.

వేధింపు రాజకీయాలకు పాల్పడబోమని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల సంఖ్య తగ్గడంపై మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ సంస్కృతిలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్టీల మధ్య రాజకీయ సంభాషణలు జరుగుతుండాలని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఎక్స్ ద్వారా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. "ఈ నూతన బృందం అనుభవం, ఉత్సాహాల మేలు కలయిక. ఈ బృందం సమష్టి కృషి కారణంగానే మహారాష్ట్రలో మహాయుతి చరిత్రాత్మక విజయం సాధించింది" అని వ్యాఖ్యానించారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తుందని, సుపరిపాలన సాగేలా భరోసా కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు కేంద్రం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆ తరువాత ఏక్‌నాథ్ శిందే విడిగా విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు తాను సాధారణ వ్యక్తి.. ('కామన్ మ్యాన్'–సీఎం)గా పని చేశానని, ఇకపైనా దాన్ని కొనసాగిస్తానని చెప్పారు.

# ఒకేసారి రెండు డిగ్రీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5 : దేశంలో ఉన్నత విద్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన సబ్జెక్టులు చదువుకునేందుకు వీలుగా పలు ప్రతిపాదనలు చేసింది. ఉన్నత విద్యా సంస్థల్లో ఏడాదికి రెండుసార్లు ప్రవేశాల ప్రక్రియ, ఒకేసారి రెండు డిగ్రీ కోర్సులు చదివే అవకాశం, గత సబ్జెక్టుతో సంబంధం లేకుండా డిగ్రీ లేదా పీజీ కోర్సుల్లో ప్రవేశం ఇందులో ముఖ్యమైనవి. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాల ముసాయిదాను యూజీసీ చైర్మన్ మామిడి జగదీశ్ కుమార్ గురువారం విడుదల చేశారు. ముసాయిదాలో పేర్కొన్న సంస్కరణలు అమలైతే.. ఓ విద్యార్థి ఒకేసారి రెండు డిగ్రీ కోర్సులు లేదా పీజీ కోర్సులు చేసే అవకాశం లభిస్తుంది. 12వ తరగతిలో చదివిన సబ్జెక్టుతో సంబంధం లేకుండా విద్యార్థి తనకు నచ్చిన సబ్జెక్టులో డిగ్రీ(అండర్ గ్రాడ్యుయేషన్) చేయవచ్చు. అలాగే, డిగ్రీలో చదువుకున్న సబ్జెక్టుతో నిమిత్తం లేకుండా నచ్చిన సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ) చేయవచ్చు. ఉదాహరణకు ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థి డిగ్రీలో బీకామ్ చేరవచ్చు. అయితే, ఇలా వేరే కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు సంబంధిత ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులవ్వడం తప్పనిసరి. ఇక, ఉన్నత విద్యా సంస్థలు ఏడాదికి రెండు సార్లు.. జూలై–ఆగస్టు లేదా జనవరి–ఫిబ్రవరిలో తాము నిర్వహిస్తున్న కోర్సుల్లో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించవచ్చు. ఈ విధానం వల్ల ఓ విద్యార్థి ఒకేసారి రెండు యూజీ లేదా రెండు పీజీ కోర్సులు చదువుకోవచ్చు. ఒకేసారి రెండు కోర్సులు అభ్యసించే వారి కనీస హాజరు శాతం(అటెండెన్స్) లెక్కింపు అంశంపై సంబంధిత ఉన్నత విద్యా సంస్థలే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అయితే, సంబంధిత అధీకృత సంస్థల ఆమోదంతోనే ఈ విధానాన్ని అమలు చేయాలి. ఇక, ఓ విద్యార్థి యూజీ డిగ్రీ పొందాలంటే సంబంధిత కోర్సులోని ప్రధాన సబ్జెక్టులో కనీసం 50 శాతం క్రెడిట్ మార్కులు పొందాలి. మిగిలిన 50 శాతం క్రెడిట్లను విద్యార్థి ఇతర కోర్సుల్లో చూపించిన నైపుణ్యం, అప్రెంటిసషిప్ తదితర అంశాల ఆధారంగా కేటాయిస్తారు. యూజీ డిగ్రీ విద్యార్థులు తమ కోర్సు కాలాన్ని పొడిగించుకునేందుకు లేదా తగ్గించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఈ ముసాయిదాలో ఓ కొత్త విధానాన్ని ప్రతిపాదించారు. ఇందుకోసం యాక్సిలరేటెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఏడీపీ), ఎక్స్‌టెండెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఈడీపీ) అనే విధానాలను యూజీసీ తీసుకొచ్చింది. ఎవరైనా విద్యార్థి నిర్ణీత సమయం కంటే ముందుగానే తన కోర్సును పూర్తి చేయాలనుకుంటే ఏడీపీని ఎంచుకోవచ్చు. మొదటి లేదా రెండో సెమిస్టర్ లోపే ఈ నిర్ణయం తీసుకోవాలి. కోర్సు నిడివిని పొడిగించుకోవాలని అనుకునేవారు ఈడీపీని ఎంచుకోవచ్చు. ఏడీపీ, ఈడీపీలో ఉన్న వారందరికీ పాఠ్య ప్రణాళికల్లో ఎలాంటి మార్పులు ఉండవు. అయితే, ఏడీపీ, ఈడీపీలో దేనినైనా విద్యార్థి ఎంచుకుని కోర్సు పూర్తి చేస్తే మాత్రం సర్టిఫికెట్లలో ఆ అంశం ఉంటుంది. ఇక, నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ (హానర్స్, రీసెర్చ్‌తో సహా హానర్స్) పూర్తి చేసిన వారే ఎంఈ, ఎంటెక్ వంటి అడ్వాన్స్‌డ్ పీజీ కోర్సులకు అర్హులవుతారని యూజీసీ ప్రతిపాదించింది. కాగా, ఈ ముసాయిదా అమలు ఉన్నత విద్యాసంస్థల సంసిద్ధతపై ఆధారపడి ఉంటుందని యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్ వెల్లడించారు. 2020 జాతీయ విద్యా విధానం సూచనల మేరకు విద్యార్థులు వివిధ రకాల కోర్సులు చదువుకునేందుకు వీలు కల్పించడమే ముసాయిదా ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

# నేనూ రోడ్డు ప్రమాద బాధితుడినే

న్యూఢిల్లీ, డిసెంబరు 5: దేశంలో రోడ్డు ప్రమాదాల బాధితుల సంఖ్య పెరుగుతోందని, ఇందుకు ప్రజల్లో చట్టం అంటే భయమూ భక్తీ రెండూ లేకపోవడమే కారణమని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తాను కూడా రోడ్డు ప్రమాద బాధితుడినేనని, అందువల్లనే వీటిపై స్పందించే తత్వంతో వ్యవహరిస్తుంటానని చెప్పారు. గురువారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం అంటే భయము, భక్తి లేకపోవడం సమాజంలో పెద్ద సమస్యగా మారిందన్నారు. ఎర్ర సిగ్నల్ వద్ద ఆగకపోవడం, హెల్మెట్లు ధరించకపోవడంవంటి సమస్యలు ఈ కారణంగానే తలెత్తుతున్నాయని అన్నారు. హెల్మెట్లు ధరించని కారణంగానే 30వేల మంది చనిపోతున్నారని చెప్పారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఈ ఏడాది 1.68 లక్షల ప్రమాదాలు జరిగాయని తెలిపారు.

## ప్రోబా-3 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం

సూళ్లూరుపేట, డిసెంబరు 5 విదేశీ ఉపగ్రహాలను సురక్షితంగా కక్ష్యలోకి చేరుస్తూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో తనకంటూ ఒక బ్రాండ్‌ను సృష్టించుకున్న ఇస్రో ఖాతాలో మరో ఘన విజయం వచ్చి చేరింది. తన విజయాశ్వం పీఎస్ఎల్వీ–సీ59 రాకెట్ ద్వారా ఇస్రో గురువారం చేపట్టిన ప్రోబా–3 ప్రయోగం విజయవంతమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్ నుంచి యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ)కి చెందిన రెండు ఉపగ్రహాలతో కూడిన ప్రోబా–3ను మోసుకెళ్లిన పీఎస్ఎల్వీ–సీ59 దాన్ని సురక్షితంగా నిర్దేశిత కక్ష్యలోకి చేర్చింది. వాస్తవానికి ఈ ప్రయోగాన్ని బుధవారమే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ.. ప్రయోగానికి గంట ముందు రాకెట్‌కు అనుసంధానం చేసిన ఉపగ్రహంలో సాంకేతిక సమస్యను గుర్తించడంతో.. గురువారానికి వాయిదా వేశారు.



# అన్యాయం జరిగిన డీసీఎం డ్రైవర్ కార్మికునికి న్యాయం చేసిన"

**– బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు మేడ్చల్ మండలంలోని బిగ్ బాస్కెట్ కండ్లకోయ ఏరియాలో "డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా బాబా ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... డీసీఎం ఓనర్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ బాబా ఖాన్ ని తీసివేయడం జరిగింది... డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి, డ్రైవర్ కి అక్టోబర్ నెల, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి అక్టోబర్ ఒక నెల వేతనం 22,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ ఎం.డి బాబా ఖాన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం... తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి మరియు కుటుంబ శాఖ మంత్రి అయినటువంటి దామోదర రాజనర్సింహకు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఆయన చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ బాగుపడే ఉండాలని ఆమె తెలిపారు. దామోదర్ రాజనర్సింహ అందోల్ మండల్ పుల్కల్ మండల్ అనే విలేజ్లలో పెరిగి పుట్టినరోజు సందర్భంగా వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. మాట ఇచ్చారంటే మాటమీద నిలబడి వ్యక్తి అని దామోదర్ రాజనర్సింహ అంటేనే, ఒకే మాట ఒకే బాట అని ప్రజలు వేడుకున్నారు. పలు విలేలలో ఆయన పర్యటించిన విధంగా వారికి అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి రాజనర్సింహ ముందంజలో ఉండాలని ప్రజలు ఆకర్షించారు. ఆయన కూడా మాట్లాడుతూ అందరికీ పుట్టినరోజు సందర్భంగా ప్రతి విలేజ్లో ప్రతి పనికి నేను ముందుంటానని వారికి అభయం ఇచ్చారు. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ నేను రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

## స్థానిక ఎన్నికలలో కార్యకర్తలు సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి...



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సత్తా చూపించి గెలిస్తేనే పార్టీకి పునాది అని మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు తూప్రాన్ మనోహరాబాద్ మండలాల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రతి ఓటర్కు ఇంటింటికి తీసుకువెళ్లి చెప్పి మంచిగా చేసుకోవాలని వచ్చే ఎన్నికలలో గెలిచే విధంగా కృషి చేయాలని అన్నారు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే కాంగ్రెస్ పార్టీ సత్తా మనుగడ ఉంటుందని ప్రతి ఒక్కరు ప్రజలలో ఉంటూ ప్రజల మనిషిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించటానికి కృషి చేయాలని అన్నారు దోచుకునే పార్టీ టిఆర్ఎస్ అని పేద ప్రజల ఇండ్లను మింగిన వారి నమ్మవద్దని సూచించారు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు పునాది అని కార్యకర్తలు ఇప్పటినుండే వచ్చే ఎన్నికలలో విజయం సాధించడానికి ప్రజలలో అంటూ తమకు ఓట్లుగా మలుచుకుని ప్రయత్నాలు చేయాలని అన్నారు గెలిపే లక్ష్యంగా పనిచేస్తేనే స్థానిక ఎన్నికలలో సత్తా చూపించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి ప్రతి ఇంటింటి తిరుగుతూ ప్రచారం చేయాలని ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తేనే వచ్చే ఎన్నికలలో గెలుస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ కోఆర్డినేటర్ పారిజాతం నరసింహారెడ్డి తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ కౌన్సిలర్లు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అరచేతిని అడ్డం పెట్టీ సూర్య కాంతిని ఆపలేరు

**– హరిషన్న ను కాదు దమ్ముంటే మమ్మల్ని అరెస్టు చేయండిలి**

**– బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ రాష్ట్రం లో పోలీస్ లు అతిగా వ్యవహరిస్తున్నారని, అరచేతిని అడ్డం పెట్టీ సూర్య కాంతిని ఆపలేరని, హరిషన్న ను కాదు దమ్ముంటే మమ్మల్ని అరెస్టు చేయండి అని బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, తూప్రాన్ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి,సవాల్ విసిరారు. మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర నాయకులు బొంది రవీందర్ గౌడ్, మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ యువ ఎమ్మెల్యే పై అక్రమ కేసు పెట్టారని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు గారిని అరెస్టు చేయడం అప్రజాసామికం అని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు అని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టాలి కానీ పాలన చేతకాక ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చేయడం అప్రజస్వామికం అని విమర్శించారు. మీ అక్రమ అరెస్టులకు బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ భయపడదు అని హెచ్చరించారు. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజా క్షేత్రంలో అడుగుతూనే ఉంటాం అని తెలిపారు. అక్రమంగా అరెస్టు చేసిన మా యువ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అందరం కలిసి మా నాయకుల కోసం పోరాటం చేస్తాం అని స్పష్టం చేశారు. మీ హామీలు అమలు చేయించే క్రమంలో జైలుకైనా పోవడానికి సిద్ధం అని తెలియజేశారు.

# ప్రపంచంలో మేటి ఐటీ

-మొదటిపేజీ తరువాయి

ఆఫీసర్ హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన ఐదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంగా పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

**ప్రపంచంలోనే ఐదవది..**

హైదరాబాద్ వేదికగా స్థాపిస్తున్న ఈ సెంటర్.. ప్రపంచంలోనే ఐదవది. ఏషియా పసిఫిక్ జోన్‌లో.. టోక్యో అనంతరం ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ ఇదే కావడం గమనార్హం. అధునాతన భద్రతతోపాటు ఆన్‌లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుంది. అంటే.. ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ అని చెప్పవచ్చు.

**ప్రపంచంనే అతి పెద్ద కార్యాలయం..**

అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా ఉపయోగపడుతుందని ఐటీ నిపుణులు చెబుతున్నారు. దేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్ పని చేయనుందని వివరిస్తున్నారు. ఇప్పటికీ గూగుల సంస్థలో భారీ సంఖ్యలో ఉద్యోగులున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద



కార్యాలయాన్ని గూగుల్.. హైదరాబాద్‌లో నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.

**పలు రాష్ట్రాలు పోటి..**

ఇక ఈ ఏడాది అక్టోబర్ 3వ తేదీన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్‌క్లేవ్ జరిగింది. ఈ కాన్‌క్లేవ్ వేదికగా సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నాటి నుంచి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని.. గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు వివిధ రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడ్డాయి. కానీ గూగుల్ సంస్థ మాత్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.

**ఇటీవల యూఎస్‌లో పర్యటించిన సీఎం**

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆ క్రమంలో హైదరాబాద్ వేదికగా ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించింది. ఈ సెంటర్ ఏర్పాటు ద్వారా వేల సంఖలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# సింహాల్లా పోరాడుతున్న మా కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు

-మొదటిపేజీ తరువాయి

ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షానా నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రోజు తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవ కుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.

**తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి**

తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి.. ఆ బాధ్యత మనందరిపై ఉన్నదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇందు కోసం తెలంగాణ ఉద్యమ చరిత్ర నేపథ్యంతో పుస్తకాలను తేవాలని, ఉన్న పుస్తకాలను సమీకరించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రకు సంబంధించి పుస్తకాలు వేల సంఖ్యలో రావాలని సాహితీవేత్తలు కోరారు. ఆ బాధ్యత నేను స్వయంగా తీసుకుంటాను. తెలంగాణలో ఉన్న అజ్ఞాత సూర్యులను



వెలుగులోకి తీసుకువస్తాను. డీఎంకే మాజీ ఎమ్మెల్యే సీఆర్ శేఖర్.. ఇటీవలే నన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంబేద్కర్, గాంధీ జీవితానికి సంబంధించిన పుస్తకాలు నాకిచ్చి ఫొటో దిగారు. ఈ పుస్తకాలు ఎందుకు తీసుకోచ్చావని అడిగితే.. మేం మా పార్టీ ఐడియాలజీకి సంబంధించిన బుక్స్ బహుమతిగా ఇస్తాం. హైదరాబాద్‌కు రాగానే మీకు పుస్తకాలు ఇచ్చేందుకు హిమాలయ బుక్ డిపో వెళ్లాను. అక్కడ తెలంగాణ చరిత్ర పుస్తకాలు లేవు.. దొరికిన ఈ రెండు పుస్తకాలు ఇచ్చాను అనేసరికి కొద్దిగా మనసులో గాయమైనట్లు అనిపించింది. మనసు చివ్వుక్కుమంది. కాబట్టి తెలంగాణ ఉద్యమ చరిత్ర పుస్తకాలు చాలా రావాల్సిన అవసరం ఉంది. చాలా మంది పుస్తకాలు రాశారు. ఇవాళ పరిమితమైన స్థాయిలో ఇక్కడ పుస్తక ప్రదర్శన నిర్వహించాం. వచ్చే ఏడాది బ్రహ్మాండంగా చేసుకుందాం. వేల పుస్తకాలు సమీకరిద్దాం. ఈ సాహితీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి రెండు కమిటీలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి మూడు పార్శ్వాలు ఉన్నాయని ప్రొఫెసర్ జయశంకర్ చెబుతుండేవారు. ఒకటి భావజాల వ్యాప్తి.. అంటే ప్రజలకు మోసం జరిగినప్పుడు, ప్రభుత్వాలు ప్రజలను విస్మరించినప్పుడు ఎప్పటికప్పుడు చర్చ జరగాలి. రెండోది ఆందోళన పథం.. సందర్భం వచ్చినప్పుడు ఆందోళన జరగాలి. లగచర్ల, అదానీ విషయంలో సందర్భానుసారంగా ఆందోళన నిర్వహించాం. ఆందోళన పథంలో వెనుకాడొద్దు. మూడోది ప్రజాస్వామ్య ప్రక్రియ.. ప్రజాస్వామికంగానే మన హక్కులను, డిమాండ్లను నెరవేర్చుకోవాలి. ఈ మూడింటిలో కవులు, కళాకారులు, సాహితీవేత్తల పాత్ర చాలా ముఖ్యం. కాబట్టి తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేటీఆర్ తెలిపారు.

**అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు**

అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు.. వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పులపై కారుకూతలు కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయ్ అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలో ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి లక్ష కోట్ల అప్పులు కొత్తగా చేశారు. రాష్ట్రం అధోగతి పాలైంది.. ప్రజలు తిప్పలపాలయ్యారు. రేవంత్ బ్రదర్సేమో కోట్లకు పడగలెత్తారు. రేవంత్ పాలన అంటే గుర్తుకొచ్చేది లక్ష కోట్ల అప్పులు, దారుణ ఘాతుకాలు, తప్పులు. ఈ ఏడాదిలో ఏం సాధించావు అంటే సమాధానం లేదు. ఆర్భాటం ,హడావుడి చేస్తున్నారు. ముఖ్యమంత్రి తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ అప్పులు అంటూ తప్పుడు కూతలు కూస్తున్నాడు. అప్పుల మీద కాదు.. నీ తప్పుల మీద చర్చ జరగాలి. ఇవాళ సూటిగా అడుగుతున్నాం దమ్ముంటే సమాధానం చెప్పు. సీఎం పదవి చేపట్టిన తర్వాత ఆ పదవి స్థాయి దిగజార్చావు. నీ ప్రభుత్వంలో మీ బ్రదర్స్ బాగుపడ్డారు. వారికి లాభం జరిగింది. రాష్ట్రానికి వెయ్యి కోట్ల పెట్టుబడులు ఇచ్చే స్థాయికి అనుముల బ్రదర్స్ ఎదిగారని ప్రజలు అనుకుంటున్నారు. వచ్చే ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రిచెస్ట్ బ్రదర్స్ ఎవరంటే అనుముల బ్రదర్స్ అని వస్తదమో.. అదానీని కూడా దాటేస్తారేమో అని ప్రజలు అనుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. నీ ఏలుబడిలో రాష్ట్రానికి రాబడి తెచ్చే తెలివి లేదు. సంపద పెంచే సోయి లేదు. పాజిటివ్ పని చేసిన ముఖం లేదు. తెల్లారి లేస్తే కాకి కూతలు.. కేసీఆర్ మీద తిట్టు.. దేవుళ్ల మీద ఒట్లు.. ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచావు. రాష్ట్ర ప్రతిష్ట పెంచాల్సింది పోయి.. దివ్యంగా ఉన్న రాష్ట్రం దివాళా తీసిందని ఆరోపణలు చేసిన దివాళాకోరు సీఎంవి నీవు. కొత్త పరిశ్రమలు కాదు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఇవాళ కొత్త స్లోగన్ పెట్టుకున్నాడు.. తెలంగాణ రైజింగ్ అని అంటున్నడు. అనుముల బ్రదర్స్ రైజింగ్ అని పెట్టుకోవాలి. తెలంగాణ మాత్రం ఫాలింగ్ అని చెప్పాలి. పన్నెండు పాలన మొత్తం అసత్యాలు, అటెన్షన్ డైవర్షన్ స్కీంలు తప్ప ఏం పీకారు. అబద్దాల కోరుగా తయారై మీడియా మేనేజ్‌మెంట్ చేస్తున్నావ్. ఆరు గ్యారెంటీల మీద చర్చ జరగొద్దని.. అప్పులు అంటూ కారుకూతలు కూస్తున్నావంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# మరింతగా కిన్నెరసాని అందాలు

**ఖమ్మం :** కిన్నెరసాని.. తెలంగాణలో అద్భుత పర్యాటక కేంద్రం. కిన్నెరసాని ప్రకృతి అందాలను మాటల్లో వర్ణించలేం.. అక్షరాల్లో రాయలేం. ఇక్కడికెళ్లే అహ్లాదం, ఆనందం లభిస్తాయని పర్యాటకులు చెబుతారు. అలాంటి టూరిజం స్పాట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. పర్యాటకులను అమితంగా ఆకట్టుకునే ప్రదేశం కిన్నెరసాని. ఇక్కడికి వచ్చే టూరిస్టులను మరింత ఆకర్షించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ పర్యాటకులతో మాట్లాడి.. అభిప్రాయాలు సేకరించారు. అధికారులతో సమీక్షించి కార్యాచరణ ప్రారంభించారు. ప్రకృతి అందాలకు మరిన్ని సొబగులు జోడిస్తున్నారు. కిన్నెరసాని ద్వీపంలో కాటేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇటీవలే హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ సంస్థ బృందం దీనిపై పరిశీలన జరిపింది. వెదురుతో కాటేజీ నిర్మించడానికి అవకాశం ఉన్నట్లు తేల్చింది. వీటిని నిర్మిస్తే పర్యాటకుల చిరకాల కోరిక నెరవేరినట్లే. ఆనంద ద్వీపం దగ్గరకు వెళ్లాలని పర్యాటకులు ఉత్సాహపడతారు. కాటేజీలు నిర్మిస్తే అక్కడి అందాలను వీక్షించడానికి మార్గం సుగమం అవుతుంది. కిన్నెరసాని పర్యాటక కేంద్రం ప్రధాన ద్వారానికి కొత్త కళ తెచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టోల్‌గేట్ సమీపంలో వెదురుతో రెండు వంతెనలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది కూడా త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశముంది. కిన్నెరసాని సమీపంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువుగా కళా వేదిక నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. వెదురు కళాకృతులతో వేదిక ప్రాంతాన్ని తీర్చిదిద్దనున్నారు. కిన్నెరసాని పర్యాటక కేంద్రంలోని షెడ్‌ను క్యాంటీన్‌గా మార్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీని నిర్వహణ బాధ్యతలను మహిళలకు అప్పగించాలని భావిస్తున్నారు. ఇక్కడా వెదురుతో తయారు చేసిన బల్లలకే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. కిన్నెరసాని కాలువకు రెండుపక్కలా రెయిలింగ్ ఏర్పాటు చేయనున్నారు. పర్యాటకులు కూర్చునేందుకు వీలుగా బల్లలను వేయనున్నారు. ఇక్కడ నీటి ప్రవాహంపై విహరించేందుకు నాటు పుట్టీలు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పనులు జరిగితే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్టు అవుతుంది. తద్వారా టూరిస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కిన్నెరసానిపై ఫోకస్ పెట్టారు. ఇక్కడ పనులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన నిధులు, అనుమతులు తొందరగా మంజూరు అయ్యేలా తొరవ చూపిస్తున్నారు

# శీతాకాలంలో వేడివేడిగా సమావేశాలు



-మొదటిపేజీ తరువాయి

చర్చకు పెట్టబోతుందట. ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్లు సభా వేదికగా వివరిస్తారట. 52 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని కూడా చెప్పుకోవాలనుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. వీటితో పాటు విద్య, వైద్యం అన్ని శాఖల్లో జరిగిన అభివృద్ధిపై వివరిస్తారట. అంతేకాదు బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులు..వాటి వడ్డీలు ఇలా అన్ని లెక్కలు అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు పెడుతామంటున్నారు హస్తం నేతలు.అయితే ఈసారి అసెంబ్లీ సమావేశాలను గత సెషన్ కంటే బెటర్‌గా యూజ్ చేసుకోవాలని భావిస్తోంది ప్రతిపక్షం బీఆర్ఎస్. ఇప్పటికే ప్రభుత్వ విధానాలపై నిత్యం పోరాడుతూ ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తోంది గులాబీ పార్టీ. అసెంబ్లీ వేదికగా ఆరు గ్యారెంటీలపై గట్టి పట్టు పట్టాలని చూస్తుంది. రుణమాఫీలో లోపాలను వివరించడంతో పాటు ..ఇంకా ఎంతమందికి లోన్ మాఫీ కాలేదో లెక్కలతో సహా వివరించేందుకు రెడీ అవుతోందట.ఇక రైతుబంధుపై కూడా అసెంబ్లీ వేదికగా ప్రశ్నించాలని భావిస్తోంది బీఆర్ఎస్. గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలను ప్రస్తావించనున్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీపై కూడా నిలదీస్తామంటున్నారు గులాబీ నేతలు. పారిశ్రామిక విధానం, మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని బీఆర్ఎస్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.మరో ప్రతిపక్షం బీజేపీ కూడా అధికార పార్టీని నిలదీయాలని భావిస్తోంది. ఇప్పటికీ ఆరు గ్యారెంటీలకు సంబంధించి.. 66 అబద్ధాలు అంటూ ప్రచారం చేస్తుంది. కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జ్‌షీట్‌ను కూడా విడుదల చేసింది బీజేపీ. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు.. తలా కొన్ని సబ్జెక్టులను తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని వ్యూహం రచిస్తోంది కమలదళం.అయితే ప్రతిపక్షాలు ఏయే అంశాలు లేవనెత్తే అవకాశం ఉందో ఇప్పటికే ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగా సమాధానాలు, అవసరమైతే ఎదురుదాడికి కూడా వెనకాడొద్దని వ్యూహ రచన రెడీ చేస్తోందట. బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా శ్వేతపత్రాలు విడుదల చేశారో..అవసరమైతే ఈసారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనే ఆలోచన కూడా చేస్తున్నారట కాంగ్రెస్ పెద్దలు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని..పదేళ్ల కాలంలో ఒక గ్రూప్-1ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని ఇలా వివిధ రంగాల్లో బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలని అనకుంటుందట కాంగ్రెస్ ప్రభుత్వం. పొలిటికల్‌గా కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసి విమర్శలు ఎక్కుపెట్టాలని ప్లాన్ సిద్ధం చేస్తుందట. ఇలా ఎవరి వ్యూహాలు వాళ్లకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి అసెంబ్లీ సెషన్ హాట్ హాట్‌గా కొనసాగే అవకాశం ఉంది. అయితే శాసనసభ సమావేశాలకు ప్రధాని ప్రతిపక్ష నేత, గులాబీ బాస్ కేసీఆర్ హాజరవుతారా లేదా అన్నది మాత్రం సస్పెన్స్‌గానే కొనసాగుతోంది

# మోదం.. ఖేదం

**హైదరాబాద్ :** ఏడాది పరిపాలన పూర్తయిన తర్వాత ఎవరికైనా కూడా ఆత్మ పరిశీలన ఉంటుంది. సింహవలోకనం కూడా ఉంటుంది. మరి రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఎదురవుతోంది? ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా? హైకమాండ్ లక్ష్యాలను సాధించారా? ఎటువంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు? ఎటువంటి సమస్యలను కొని తెచ్చుకున్నారు?ముఖ్యమంత్రిగా ఏడాది కాలం పూర్తిచేసుకుని రెండవ ఏడాదిలోకి రేవంత్ ప్రవేశించారు. ప్రభుత్వ అధినేతగా తన మార్క్ చూపించడంతోపాటు.. మార్పును కూడా ప్రజలకు అనుభవంలోకి తెచ్చారు. తన బృందంతో కలిసి పనిచేస్తూ కొత్త కొత్త విజయాలను నమోదు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా.. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి సరికొత్త ఘనత సృష్టించారు. అంతేకాదు తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి రికార్డు సృష్టించారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటా కు 500 చొప్పున బోనస్ ఇస్తున్నారు. ఇక మూసి నదిని సుందరీకరించేందుకు అడుగులు పడుతున్నాయి. వచ్చే 50 సంవత్సరాల అవసరాలు తీర్చే విధంగా హైదరాబాదు నగరం అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణానికి రేవంత్ ముందడుగు వేస్తున్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణబద్ధమై ఉన్నట్టు సీఎంవో కార్యాలయం ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.. 500 కు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తోంది. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే గృహాలకు ఉచితంగా కరెంట్ సప్లై చేస్తోంది. పంట పొలాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుంది.. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తగ్గించడానికి 3000 వరకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. బాపూ ఘాట్ ప్రాంతంలో అతిపెద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగర వాసులకు గోదావరి నుంచి తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు కంటే మెరుగ్గా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనున్నారు.కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను పెంచింది రేవంత్ ప్రభుత్వం.. మహిళల ఆర్థిక స్వావలంబనకు అడుగులు వేస్తున్నది. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయిలోనే విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ధరణి పోర్టల్. ఎన్ఐసీ కి అప్పగించారు. మీడియాకు స్వేచ్ఛ కల్పించారు. మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపారు. పెట్టుబడులను కూడా భారీగా ఆకర్షిస్తున్నారు. ప్రాంతీయ బాహ్య వలయ రహదారి, రైలు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయడంతో తెలంగాణ దిశ మరింతగా మారనుంది. టైర్ -2 పట్టణాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు కానున్నాయి. వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా తీర్చిదిద్దే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తి పది లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్యం అందించేందుకు ప్రణాళికలు పొందుతున్నాయి. ప్రతినెల ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు లభిస్తున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం సచివాలయం ఎదురుగా ఏర్పాటు కానుంది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సానుకూల అంశాలు.లగచర్ల, హైడ్రా, మూసీ నది వెంబటి నిర్మాణాలను పడగొట్టడం, ప్రభుత్వ వసతి గృహాల్లో నాసిరకమైన ఆహారం విద్యార్థులకు పెట్టడం, రుణమాఫీ కొంతమందికి కాకపోవడం వంటివి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. రైతు భరోసా కూడా ప్రభుత్వం ఖాతాలలో జమ చేయకపోవడం ఒకింత ఇబ్బందిగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడం లబ్ధిదారుల్లో అసహనాన్ని కలిగిస్తోంది. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిబంధకాలుగా నిలిచాయి. మరోవైపు భారత రాష్ట్ర సమితి కూడా వరుసగా విమర్శలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా ప్రభుత్వాన్ని ఎండగడుతోంది. మొత్తంగా చూస్తే తొలి ఏడాది రేవంత్ రెడ్డికి కేక్ వాక్ కాకపోయినప్పటికీ.. మరి తీసిపారేదగ్గ పరిపాలన మాత్రం కాదని విశ్లేషకులు అంటున్నారు. తొలి ఏడాది రేవంత్ రెడ్డి 100కు 75 మార్కులు తెచ్చుకున్నారని చెబుతున్నారు.. పరిపాలనలో మరింత నూతన ఒరవడి కొనసాగిస్తే పెద్దగా ఇబ్బంది ఉండదని రాజకీయ విశ్లేషకులు వివరిస్తున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794